


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

గురువారం | 11 సెప్టెంబర్ 2025





# నాడు అంతే... నేడు ఇంతే






**-బిక్కుబిక్కుమంటూ భయంతో పిల్లలు,,**

**-శిథిలావస్థ భవనాలకు పైపై మెరుగులు,,**

**-ఆరుబయటే చదువులు**

**-పాడుబడిన పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం,,**

**-నిధులు లేవంటున్న అధికారులు,,**

**-మరి భద్రత కి హామీ ఎవరిది అంటున్న తల్లిదండ్రులు**

**-ఒంటిమిట్ట హరిజనవాడ ప్రాథమిక పాఠశాల దుస్థితి,,**

**-ఐదు మంది టీచర్లు, పాఠశాల గదులు రెండే**

ఒంటిమిట్ట,మేజర్ న్యూస్‌బీ నాడు నేడు తో పాఠశాలల రూపురేఖలే మార్చాం అంటూ ఒకరు, తమ హయాంలో పాఠశాలల వాతావరణమే మార్చామంటూ మరొకరు చెప్పుకుంటున్న గొప్పలు  ఒంటిమిట్ట హరిజనవాడ ప్రాథమిక పాఠశాలను చూస్తే పైన పటారం లోన లొటారం అనేలా పరిస్థితి కనిపిస్తుంది. పేరుకేమో ఇంగ్లీష్ మీడియం లోపల చూస్తే ఏమో భయం భయం. శిథిలావస్థకు చేరుకొని పైపై మెరుగులతో దర్శనమిస్తున్న పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు పిల్లలు ఉన్నారు. పాఠశాలలో టీచర్లు ఐదు మంది ఉంటే రెండు గదిలే



ఉన్నాయి. అంటే రెండు గదులలో రెండు తరగతుల విద్యార్థులు చదువుకుంటారు. మరి మిగిలిన మూడు తరగతుల వారు ఎక్కడ అంటే ఏముంది ఆరుబయట వరండాలో దర్శనమిస్తారు. ఎవరైనా ఈ పాఠశాల లోపలికి వెళ్లి చూస్తే మాత్రం వరద బాధితులకు పునరావాసం కేంద్రంగా కనిపిస్తుంది తప్ప ఎక్కడా పాఠశాల అనే పరిస్థితి కనిపించడం లేదు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో, ఎప్పుడు ఏమవుతుందోనని ఉపాధ్యాయులు కూడా భయం భయంగానే ఆరుబయటే పాఠాలు చెబుతున్నారు. మరి మండల కేంద్రంలో హరిజనవాడలో ఉన్న ఈ పాఠశాలకు బయట మాత్రం డిజైన్ బాగానే వేశారు. మరి బయట పెయింట్ బాగా వేసి లోపల కాలం చెల్లిన సామాన్లు పెడితే మరి ఆ బండి ఎలా నడుస్తుందో అందరికీ తెలిసిన విషయమే. మరి మండల

మిగతా 2లో

# జిల్లాకు స్వచ్ఛంధ్ర అవార్డులు తీసుకురండి

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పరిశుభ్రతకు అగ్రస్థానం ఇస్తున్న నేపథ్యంలో స్వచ్ఛంధ్ర రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డుల ఎంపికలో నిర్దేశించిన ప్రతి పారామీటర్‌లో 100 శాతం అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్సు ద్వారా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తో కలిసి స్వచ్ఛంధ్ర అవార్డులపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ స్వచ్ఛంధ్ర రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డుల ఎంపికలో ప్రతి పారామీటర్‌లో 100 శాతం అభివృద్ధి అవసరమని, నిర్దేశించిన పనిలో వెనుకబడితే సంబంధిత శాఖలపై కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. అవార్డులకు లక్ష్యంగా విధించిన మొత్తం 13 కేటగిరీల్లో ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, అంగనవాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రైతు బజార్లు, బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో రాష్ట్రస్థాయి బృందాలు వివిధ పారామీటర్ల మేరకు పరిశీలించడం జరుగుతుందని ఈ మేరకు అధికారులు సిద్ధం కావాలన్నారు. ఇందుకోసం

మిగతా 2లో



# ఏంది గురూ... ఇదీ

**-46 మంది పంచాయతీ కార్మికుల నెలల జీతాలు ఎక్కడ?**

**-ఆ డబ్బులు ఏం చేసావ్,,**

**-కార్మికుల కడుపు కొడితే బాగుపడతావా?**

**-పంచాయతీ కార్యదర్శి గురు మోహన్‌పై రాష్ట్ర కార్మిక అధ్యక్షుడు వెంకటరామయ్య ఆగ్రహం**



**పీలేరు, మేజర్ న్యూస్:** ఏంది గురూ ఇధీ అంటూ కార్మిక అధ్యక్షుడు వెంకట రామయ్య పంచాయతీ కార్యదర్శి గురు మోహన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న స్థాయి కార్మికుల పొట్ట కొట్టి దోచుకుంటే ఎలా అని ప్రశ్నించారు. వివరాల్లోకి వెళితే అన్నమయ్య జిల్లా పీలేరు గ్రామపం చాయతీలో గతంలో కార్యదర్శిగా పనిచేసి, బదిలీపై తంబళ్లపల్లి నియోజక వర్గానికి వెళ్లిన గురు మోహన్ గత సంవత్సరం మే, జూన్ నెలలకు 46 మంది కార్మికులకు రెండు నెలల జీతం చెల్లించాల్సిన సుమారు 11 లక్షల రూపాయలు

మిగతా 2లో

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి 1.40 లక్షల ఆర్థిక సహాయం



**నందలూరు మేజర్ న్యూస్:** ఉమ్మడి కడప జిల్లా ఈడిగ (గౌడ )మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సంఘం ఆధ్వర్యంలో మైదుకూరు మండలం చింతకుంట బయనపల్లె గ్రామానికి చెందిన రైతు కూలి వలదాసు బ్రహ్మయ్య గౌడ్ అతని పొలంలో పనులు చేస్తుండగా అదే పొలంలోనే ట్రిల్లర్ సేద్యం చేసే ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తగా ట్రాక్టర్ నడపడంతో ట్రాక్టర్ కిందపడి గాయాల పాలయ్యాడు. అతను చికిత్స చేసుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడంతో గౌడ సంఘం అధ్యక్షులు రవిశంకర్ గౌడ్ కు విషయం తెలపడంతో సంఘం తరఫున 1.40 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమములో గౌడ సంఘం సభ్యులు సుబ్రహ్మణ్యం గౌడ్, నరసింహ గౌడ్, శ్రీధర్ కుమార్ గౌడ్, గంగాధర్ గౌడ్, రామ్మూర్తి నాయుడు గౌడ్, మునిరత్నం గౌడ్, వెంకటసుబ్బయ్య గౌడ్ ,శివరామక్రిష్ణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## క్వాంటం వ్యాలీ హ్యాక్ ధాన్ సెమీఫైనల్‌లో సాధించిన ప్రధమ ద్వితీయ బహుమతులు:



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా యూనివర్సిటీ లో మంగళ వారం నిర్వహించిన క్వాంటం వ్యాలీ హ్యాక్ ధాన్ సెమీ ఫైనల్ పోటీల్లో వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం కళాశాల విద్యార్థులు అనంత రాజు పేటకు చెందిన విద్యార్థులు సెమీ ఫైనల్ పోటీల్లో పాల్గొని ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించినట్లు కళాశాల డీన్ డాక్టర్ పి టి శ్రీనివాస్ తెలిపారు. అనంతరాజు పేట ఉద్యాన కళాశాల క్వాంటం వ్యాలీ హాక్థాన్ అంతర్గత పోటీలులో కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారని అసోయేట్ డీన్ డాక్టర్ పీటీ శ్రీనివాస్ తెలిపారు. క్వాంటమ్ టెక్నాలజీ ఆధారిత సమస్యల పరిష్కారాలపై తమ సృజనాత్మక, కోడింగ్ నైపుణ్యాలు, వినూత్న ఆలోచనలను విద్యార్థులు ప్రదర్శించారన్నారు. సెప్టెంబరులో తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో నిర్వహించిన సెమీఫైనల్ పోటీల్లో పాల్గొని సాధించిన ప్రథమ బహుమతులలో తిరుమల గీతిక వినయ్ కుమార్ మాధురి రేష్మ ఉదయ్ కిరణ్ అదేవిధంగా ద్వితీయ బహుమతులలో సాయి వంశీ భార్గవి దీపికా సుస్మిత జమురస్బీ పూర్ణిమ ప్రియాంక తదితరులు బహుమతులను సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## రాష్ట్ర డైరెక్టర్‌ను ఘనంగా సన్మానించిన వెంకటేశ్వరపురం నేతలు



**సిద్దవటం మేజర్ న్యూస్:** మండలంలోని మాధవరం 1 గ్రామంలో బుధవారం వెంకటేశ్వరాపురంలోని చేనేత బిసి నాయకులు ఏపీ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ వీరభద్రుడు ని కేక్ కట్ చేయించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ డైరెక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని అంకిత భావంతో పనిచేస్తే పదవులు తానంతట అవే వస్తాయని ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారు రుజువు చేశారని ఆయన తెలిపారు. సంతోషంతో తనకు సత్కరించిన వెంకటేశ్వరపురం వాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. తనకు ఈ పదవిని ఇచ్చి బాధ్యతలు అప్పగించినందుకు నియోజకవర్గం ఇన్చార్జి జగన్మోహన్ రాజు గారికి ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే స్థానిక ఎన్నికలలో అందరూ కలిసి కూటమి పార్టీకి విజయ దంకా మోగించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిట్టా వెంకటసుబ్బయ్య,జానపాటి సుబ్బరాయుడు, జింక శివకుమార్, హరిప్రసాద్, మామిళ్ళ మురళి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు స్వచ్ఛంధ్ర అవార్డులు తీసుకురండి

**(మొదటి పేజీ తరువాయి)** లనియోజకవర్గ స్పెషల్ అధికారులు నిర్దేశించిన పారామీటర్లపై పారిశుద్ధ్య లోటుపాట్లను గుర్తించి సంబంధిత శాఖలకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



క్రింది స్థాయి సిబ్బందికి పనులు అప్పగించా మన్న రీతిలో కాకుండా దగ్గరుండి పనులు చేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అంగనవాడీ కేంద్రాలు, పాఠశాలల్లో త్రాగునీటి సదుపాయం, ట్యాప్ కనెక్షన్, టాయిలెట్లు, రీడింగ్ రూమ్, స్వచ్ఛత క్లబ్, పరిసర పరిశుభ్రత వంటి అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వస్తున్న రోగులకు అవసరమైన మందులు, పరికరాలు, టాయిలెట్ల పరిశుభ్రతపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత శాఖలు పోటీ తత్వంతో, కాలక్షేపంగా కాకుండా ఉత్సాహంగా పనిచేస్తే ముఖ్యమంత్రి నుండి అవార్డు పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖలు, అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పని చేసి స్వచ్ఛ అన్నమయ్య జిల్లాకు శ్రీకారం చుట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ,డిఈఓ, ఐసిడిఎస్ పిడి, డిపిఓ డిఎంహెచ్వో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఏంది గురూ...ఇదీ

**(మొదటి పేజీ తరువాయి)** చెల్లించలేదని. పంచాయతీలో నిధులు లేవని సాకు చూపుతూ కాలయాపన చేసి వారి పొట్ట కొట్టారని రాష్ట్ర పంచాయతీల కార్మికుల సంఘం అధ్యక్షుడు డి. వెంకటరామయ్య బుధవారం ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ విషయంపై జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం పంపినట్లు ఆయన తెలిపారు. గతంలో పంచాయతీ వారు ఇస్తున్న జీతాలు చాలడం లేదని సర్పంచ్ హబీబ్ భాషను విన్నవించుకొనగా ప్రతి ఒక్కరికి నెలకు 3000 రూపాయలు పెంచారని, అయితే అందులో కూడా వెయ్యి రూపాయలు పట్టుకొని ఇచ్చారని, ఈ విషయాన్ని శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి కూడా తెలిపామని ,గురు మోహన్ తన ఇంటిలో కార్మికులను పని మనుషులుగా పెట్టుకొని తన కారుకు ఇంధనాన్ని పంచాయతీ లెక్కలలో వేసుకున్నారని , మరొక కార్మికుని అతని డ్రైవర్ గా పెట్టుకున్నాడని ఈ విషయాన్ని గురు మోహన్ ను అడగగా తన టేబుల్ పైన తుపాకీ పెట్టి బెదిరించారని, పంచాయతీ సిబ్బందిలో ఒకరిని బినామీ కాంట్రాక్టర్ గా పెట్టుకొని పనులు చేయించి యం బుక్ ను రెడీ చేసి నకిలీ బిల్లులను సృష్టించి సుమారు 20 లక్షల రూపాయలను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కార్యాలయ ఆవరణంలో ఈ పంచాయితీ అవినీతి రహిత పంచాయితీ అని, తమ పనులను నిమిత్తం వచ్చేవారు ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వరాదని, అందుకే సీసీ కెమెరాలు అమర్చామని, కేరళ రాష్ట్రంలోని పంచాయతీ కార్యాలయాల వలే ఈ పంచాయతీని కూడా ఆధునికరించి నిధులను దుర్వినియోగం చేశారని, గురు మోహన్ చేసిన అవినీతి పాలన పై సమగ్ర విచారణ జరిపించాలని, పీలేరు పంచాయతీ పరిధిలో 15 ఆరో ప్లాంట్ల సిబ్బందికి ఒక సంవత్సరం పాటు జీతాలు ఇవ్వలేదని, ఇలా కార్మికుల పొట్ట కొట్టి లక్షలాది రూపాయలను అడ్డదారుల్లో దోచుకున్న గురుమోహన్‌పై కఠినచర్యలు తీసుకుని కార్మికులమైన మాకు న్యాయం చేయాలని వెంకటరామయ్య పత్రికల ద్వారా ఉన్నత అధికారులకు తెలిపారు.



## నాడు అంతే,, నేడు అంతే,,

**(మొదటి పేజీ తరువాయి)** కేంద్రం, ప్రముఖ పుణ్యక్షేత్రం, నిత్యం ఎంతోమంది అధికారులు నాయకులు పర్యటించే ప్రాంతం, అయినా అధికారులకు ఇక్కడి పాఠశాలల బాగోగులు గాని, విద్యార్థుల కష్టాలు కానీ కనిపించడం లేదంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ ఎంతో మంది నాయకులు గతంలో జిల్లా స్థాయిలో చక్రం తిప్పారు. ఇప్పుడు తిప్పుతున్నారు మరి ఆ తిప్పేదేదో ఇలాంటి పాఠశాలల అభివృద్ధికి తమ చెయ్యి తిప్పితే అటు విద్యార్థులు ఇటు పాఠశాల బాగుపడతాయని, ఇప్పటికైనా నాయకులు అధికారులు వెంటనే స్పందించి ఈ పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. కాబట్టి ఇక్కడ స్కూల్ పిల్లల పరిస్థితిని గమనించి పై అధికారులు మరో రెండు తరగతి గదులను ఏర్పాటు చేయాలని, ఒంటిమిట్ట హరిజనవాడ స్కూల్ టీచర్లు మరియు హెడ్మాస్టర్ పిల్లల తల్లిదండ్రులు కోరుచున్నారు.







ఇదే విషయంపై ఒంటిమిట్ట ఎంఈఓ బ్రహ్మయ్యను వివరణ కోరగా ప్రస్తుత కాలంలో అయితే మండల విద్యాశాఖ పరిధిలో ఎటువంటి నిధులు లేవని, నిధుల కొరత ఎక్కువగా ఉన్నదని కనీస అవసరాలు తీర్చుకొనుటకు కూడా నిధుల సదుపాయం లేదు అని తెలియజేశారు.

# మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలి : సిపిఎం డిమాండ్



**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్:** గత ప్రభుత్వంలో శాంక్షన్ అయినా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కూటమి ప్రభుత్వం పిపిపి పబ్లిక్ ప్రైవేటు పార్ట్నర్షిప్ పేరుతో కార్పొరేట్లకు అప్పచెప్పే విధానాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ సీనియర్ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ చంద్రశేఖర్ పంది కాళ్ళ మణి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మొదట దశలో నాలుగు మెడికల్ కాలేజీలు తర్వాత దశలో ఆరు మెడికల్ కాలేజీలకు టెండర్ పిలుస్తారని తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి కడప జిల్లా పులివెందుల, కర్నూలు జిల్లా ఆదోని, ఒంగోలు జిల్లా మార్కాపురం ఉన్న నాలుగు మెడికల్ కాలేజీ లను ప్రైవేట్ పరం చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం అన్యాయం అన్నారు. పేదలకు వైద్య విద్య అందుబాటులో ఉండదన్నారు. కోట్లల్లో డబ్బులు పెట్టి చదువుకున్న వారు పేదలకు ఉచిత వైద్యం అందిస్తారా అని ప్రశ్నించారు. పెట్టిన పెట్టుబడి సంపాదించుకుంటాడు తప్ప పేదలకు వైద్యం అందుబాటులో ఉండదన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు అమలు కావన్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ పది కాలేజీలకు 8000 కోట్లు ఖర్చు పెడితే మెడికల్ కళాశాల పూర్తవుతాయన్నారు. 80 వేల కోట్లు ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు పి పి పి పేరుతో దారా దత్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి హామీమేరకు రాజంపేట లో కూడా మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని తక్షణమే మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన హరీష్ రెడ్డి



**కలికిరి మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డిని మాజీ ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ లిక్కర్ కేసులో మధ్యంతర బెయిల్ పొందిన నేపథ్యంలో హైదరాబాద్ లోని ఎంపీ మిథున్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశామని, మిథున్ రెడ్డి తన పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. “ఇలాంటి అడ్డంకులు రాజకీయాల్లో సహజమే, కానీ నిజాయితీగా పనిచేసే నాయకులను ప్రజలు ఎప్పటికీ వదిలిపెట్టరని, త్వరలోనే ఆయన నిర్దోషిత్వం నిరూపితమవుతుంది” అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ



**రాజంపేట మేజర్ న్యూస్:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాజంపేట శాఖ అధ్యక్షుడు బి. వేణు గోపాల్ నాయుడు ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు స్కూల్ ప్రధానోపాధ్యాయుడు డి. కృష్ణ మూర్తి సమక్షంలో 100 నోటు బుక్స్ పంపిణీ పంపిణీ చేసినట్లు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు నందకిషోర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం లో సంస్థ ఉపాధ్యక్షుడు బి. రామచంద్ర నాయుడు, సంయుక్త కార్యదర్శి టి. సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పంజం అమర్నాథ్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వైసీపీ నాయకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం అనంత రాజుపేటకు చెందిన వైయస్సార్సీపి సీనియర్ నాయకులు పంజం సందీప్‌రెడ్డి తండ్రి పంజం అమర్నాథ్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన వైయస్సార్సీపి రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి. రాఘవరాజ పురం సర్పంచ్ ఆర్.వి రమణ, బుడుగుంటపల్లి సర్పంచ్ చంద్రశేఖర్, ఉర్లగట్టుపోడు సర్పంచ్ గోపి తదితరులు నివాళులర్పించారు.

# విశ్వం కళాశాలలో ఘనంగా ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ ప్రారంభం




**కురబలకోట,మేజర్ న్యూస్ :** కురబలకోట మండలం, అంగళ్లు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు బుధవారం ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ మరియు ఐఈఈఈ సర్క్యూట్స్ అండ్ సిస్టమ్స్ సొసైటీ మరియు కమ్యూనికేషన్ అండ్ సిస్టమ్స్ సొసైటీని బుధవారం ప్రారంభించారు. విద్యార్థి సమాజంలో విద్య పరిశోధన సాంకేతిక అభివృద్ధి కోసం గణనీయమైన దశలో అడుగు పెట్టేందుకు విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్‌చాప్టర్ ప్రారంభిం చామని ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రమణారెడ్డి తెలియ జేశారు. ఐఈఈఈ వంటి ప్రపంచ ప్రసిద్ధ సాంకేతిక సంస్థలు సభ్యత్వం పొందడం ద్వారా విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను మెరుగు పరచుకొని పరిశోధన ఇన్నోవేషన్లలో ముందుకు వెళ్లే అవకాశాన్ని సంతరించుకుంటారని విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులకు హైదరాబాద్ సెక్షనుకు సంబంధించిన డాక్టర్ సి. కుమార్ ఐఈఈఈ కమ్యూనికేషన్స్ అండ్ సిస్టమ్స్‌సొసైటీ చైర్మన్ తెలియజే శారు. ఐఈఈఈ స్టూడెంట్ చాప్టర్ ద్వారా విద్యార్థులకు సాంకేతిక వర్క్ షాపులు సెమినార్లు పోటీలు ఇన్నోవేషన్ కార్యక్రమాలు నిర్వహించి వారి సామర్థ్యాలను ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టే అవకాశం కల్పించబడుతుందని జేఎన్టీ యూనివర్సిటీ అనంతపురానికి సంబంధించిన ఐఈఈఈ ట్రెజరర్ డాక్టర్ కే. జితేంద్రగౌడ్ విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులకు తెలియజే శారు. ఈ కార్యక్రమం కొరకు విశ్వం ఐఈఈఈ లోగోను ఆవిష్కరించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా సాంకేతికత, విజ్ఞానంతో సుసంపన్ను లైన యువతను తయారు చేయడం మా లక్ష్యమని విద్యార్థులు సాంకేతిక రంగంలో నూతన ఆలోచనలు పరిజ్ఞానాన్ని పంచుకునే వేదికగా ఈ బ్రాంచ్ నిలవాలని విశ్వం మేనేజ్మెంట్ ఎం. ప్రభాకర్ రెడ్డి కోరారు. వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ టీఎస్ గౌస్ బాషా, అన్నివిభాగాల డీన్స్, హెచ్వోడీస్, అధ్యాపకులువిద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కళాత్మక ప్రతిభకు వేదిక కళా ఉత్సవ్ 2025



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యార్థులలో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలను పెంపొందించడం, కళల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించేందుకు విద్యార్థులకు వేదికను అందించడం, ప్రాంతీయ స్థాయిలో కళలను ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో కళా ఉత్సవ్ 2025 జిల్లా స్థాయి పోటీలు సెప్టెంబర్ 11, 12 తేదీలలో రాయచోటి లోని డైట్‌లో ఉదయం 9 గంటల నుండి నిర్వహించబడతాయి. జిల్లా స్థాయి నుండి మొదటి బహుమతి గెలుచుకున్నవారు అక్టోబర్ 24, 25 తేదీలలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనవలసి ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి పొందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో పాల్గొంటారు.

**పోటీలకు అర్హులు వీరే :** ఈ పోటీలలో ఉమ్మడి వైయస్సార్ కడప జిల్లాలోని 51 మండలాలకు చెందిన అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 9, 10, 11, 12 తరగతుల విద్యార్థులు అర్హులు. పోటీలలో పాల్గొనే విద్యార్థులకు తప్పనిసరిగా అపార్ ఐడి కలిగి ఉండాలి. 2023 లేదా 2024లో జాతీయ కళా ఉత్సవ పోటీలలో విజేతలైన విద్యార్థులు అదే కళారూపంలో 2025 పోటీలలో పాల్గొనరాదు. సంబంధిత పాఠశాలల హెడ్స్ విద్యార్థులను పోటీలకు పంపే ముందు వారి తల్లిదండ్రుల నుండి ముందస్తుగా అనుమతి పొందడం తప్పనిసరి.

**పోటీలు నిర్వహించే కళారూపాలు :** కళా ఉత్సవ్ నందు విద్యార్థులకు కళా నైపుణ్యాలకు సంబంధించి ఆరు విభాగాలలో 12 అంశాల నందు పోటీలు నిర్వహించబడును.

**విభాగం- పోటీ- ఉపవిభాగం**

**గాత్ర సంగీతం వ్యక్తిగతం:** శాస్త్రీయ/అర్ధశాస్త్రీయ. గాత్ర సంగీతం-బృందం-గరిష్టంగా 4 మంది. జానపద/భక్తి/దేశభక్తి/లలిత గానం. వాద్య సంగీతం-వ్యక్తిగతం-శాస్త్రీయ/అర్ధశాస్త్రీయ(రాగ వాద్యాలు) వాద్య సంగీతం-వ్యక్తిగతం-శాస్త్రీయ/అర్ధశాస్త్రీయ(తాళ వాద్యాలు) వాద్య సంగీతం-బృందం-గరిష్టంగా 4మంది: ఆర్కెస్ట్రా-జానపద/శాస్త్రీయ.

**నృత్యం -వ్యక్తిగతం:** శాస్త్రీయ నృత్యం. నృత్యం- బృందం - గరిష్టంగా 4 మంది: ప్రాంతీయ జానపద/గిరిజన, ఆధునిక రూపకల్పన (సినిమేతర) నాటకం-బృందం -గరిష్టంగా 4 మంది: లఘు నాటకం / పాత్రాభినయం / మూకాభినయం/అనుకరణాభినయం. దృశ్యకళలు - వ్యక్తిగతం-చిత్రలేఖనం/డ్రాయింగ్/ముద్రణ / కార్టూన్(ద్విమితీయ) దృశ్యకళలు - వ్యక్తిగతం శిల్పకళ (త్రిమితీయ) దృశ్యకళలు -% బృందం - గరిష్టంగా ఇద్దరు- స్వదేశీ బొమ్మలు మరియు ఆటలు / స్థానిక హస్తకళలు (ద్విమితీయ, త్రిమితీయ). సాంప్రదాయ కథాకథనం -బృందం- గరిష్టంగా ఇద్దరు- నృత్యం, నాటకం, సంగీతం, దృశ్యకళల సమ్మిళితం.

**పోటీలలో పాల్గొనే వారికి నిబంధనలు:**

**గాత్ర సంగీతం:**

ప్రొఫెషనల్ మరియు వాణిజ్య సంగీత ట్రాక్‌లు అనుమ తించబడవు. ప్రదర్శన వ్యవధి 4-6 నిమిషాలు, వాద్య సంగీతం: మెలోడిక్ వాయిద్యాల్లో వయోలిన్, సితార్, ఫ్లూట్, సరోద్, వీణ, షెహనాయ్, సంతూర్ మొదలైన భారతీయ వాయిద్యాలు ఉంటాయి. ఎలక్ట్రానిక్ లేదా ప్రోగ్రామ్ చేసిన వాయిద్యాలు అనుమతించబడవు. నృత్యం: శాస్త్రీయ నృత్య రూపాలు: భరతనాట్యం, కథక్, సత్రియా, కూచిపూడి, ఒడిస్సీ, మోహినియాట్టం, కథకళి, మణిపురి. సమకాలీన ప్రదర్శనలు: సినిమేతర సంగీతంపై ఆధారపడి ఉండాలి. ప్రదర్శన వ్యవధి: 4-6 నిమిషాలు. నాటకం: ప్రదర్శన: ఏదైనా ప్రాంతీయ ఆధునిక నాటకం కావచ్చు. ప్రముఖ సామాజిక సంస్కర్త, కళాకారుడు, రచయిత, కవి, శాస్త్రవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు వంటి వారి జీవితం ఆధారంగా కూడా కావచ్చు. వ్యవధి: ప్రదర్శన 6-8 నిమిషాలు. దృశ్యకళలు: గతంలో తయారు చేసిన కళాకృతులు అనుమతించబడవు. 2డి పరిమాణం: 2,3 అడుగులకు మించరాదు. 3డి పరిమాణం: 2, 2, 2 అడుగులకు మించరాదు. విజువల్ ఆర్ట్స్‌లో పాల్గొనే వారికి 6,4 అడుగుల స్థలం చూపించబడుతుంది. సాంప్రదాయ కథ చెప్పడం: హరికథ, బుర్రకథ, సోది చెప్పడం, యక్షగానం, ఒగ్గు కథ. ఇద్దరు విద్యార్థుల బృందం పాల్గొనవచ్చు. కథనం 5 నిమిషాలకు మించరాదు. ఏదైనా భాష / మాండలికంలోనైనా చేయవచ్చు. కళా ఉత్సవ్ 2025 పోటీలలో పాల్గొనేవారు తమ పేర్లను కళా ఉత్సవ్ నోడల్ అధికారి మడితాటి నరసింహారెడ్డి వాట్సాప్ నెంబర్ 9440146825 కు పంపి ముందస్తుగా నమోదు చేసుకోవాలి.

**కళా నైపుణ్యాలకు ప్రోత్సాహం**

విద్యార్థుల్లో ఉన్న కళా నైపుణ్యాలకు మెరుగులు దిద్దేందుకు, వారిని ప్రోత్స హించేందుకు కళా ఉత్సవ్ తోడ్పడుతుంది. అంతరించి పోతున్న సాంప్రదాయ భారతీయ కళారూపాల గురించి నేటి విద్యార్థులు తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది.



మడితాటి నరసింహారెడ్డి, సీనియర్ లెక్చరర్, డైట్ రాయచోటి, కళా ఉత్సవ్ జిల్లా నోడల్ అధికారి విద్యార్థుల్లో కళలపట్ల ఆసక్తి విద్యార్థుల్లో కళల పట్ల ఆసక్తి పెంపొందే దానికి కళా ఉత్సవ్ 2025 తోడ్పడుతుంది. ప్రాంతీయ కళల పట్ల అభిరుచి పెంపొందు తుంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# బస్సులు లేక ఇబ్బందులు పడ్డ మహిళలు

బస్సు డ్రైవర్ను నిలదీసిన మహిళలు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలి లో పెద్ద చిక్కే వచ్చి పడింది ప్రయాణికులకు బస్సు లేకపోవడంతో సోమవారం, నుండి మంగళవారం, సాయంత్రం వరకు బస్సులు చిట్వేలికి రాకపోవడంతో రోడ్లపై వేచి చూసి వెనతిరిగిన ప్రయాణికులు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సును పెట్టి మంచి పని చేసిందిలే అనుకున్న మహిళలకు ఒక చిక్కే వచ్చి పడింది రెండు రోజులు బస్సులు తిరగకపోతే ఏం జరుగుతుందో తెలిసేలా మహిళలు చేశారు. బస్సులో సీటింగ్ 50 మందికి మించి ఉండదు మంగళవారం , మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వచ్చిన ఒక బస్సుకు 120 మంది ఎక్కారు. ఘాట్ రోడ్ లో వెళ్లాలంటే అధిక లోడుతో ఘాట్లో ప్రయాణం చేయలేమని కండక్టర్, డ్రైవర్, మొత్తుకున్నా మహిళా మణులు మాత్రం బస్సులు రెండు రోజులు ఎందుకు ఆపారు అయ్యా మీటింగులకు ప్రభుత్వ బస్సులు వాడితే ఎలాగా పక్క జిల్లాలో మీటింగ్ జరుగుతుంటే ఈ జిల్లాలో బస్సులు తిరగకపోతే ఎలా ప్రయాణించాలని నిలదీశారు. ఆ మహిళలకు ఏమీ చెప్పలేక నానాతిప్పలు పడ్డారు డ్రైవరు కండక్టర్, చేసేదేమీ లేక బస్సు ఎక్కిన మహిళలు బస్సు ముందు నిలబడి నానా మాటలు అడిగారు. ఆసుపత్రికి వెళ్లాలన్న ఇబ్బందిగా మారిందని ఇబ్బందులను గుర్తుపెట్టుకుని మీటింగులకు తరలించే బస్సుల పట్ల కాస్త ఆలోచిస్తే బాగుంటుందని కూడా ప్రయాణానికి వచ్చిన మహిళలు అన్నారు. ఈ ఘటన చూసినవారు ఉచిత బస్సు ప్రయాణం అంటే ఇలాగే ఉంటుందని అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్టు చందాగా మారిందని బస్టాండ్లో మాట్లాడుకున్నారు. ఇకనైనా పక్క జిల్లాలలో మీటింగ్లు జరిగేటప్పుడు కాస్త ఆసిచూచి బస్సులను వినియోగించుకుంటే బాగుంటుంది ఇలాంటి




ఘటనలో జిల్లాలో చాలా జరిగాయని చాలామంది మహిళలు తిరగబడ్డారని సమాచారం. రాజంపేట ఆర్టీసీ డిఎం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రయాణికులకు కనీస సమాచారం అందించేందుకు కూడా ఆయనకు వ్యవధి లేకుండా పోయిందని కాసేపు వేచి చూద్దామని బస్టాండ్ వద్దకు వెళ్లిన అక్కడ పందుల కంపు మురికి కంపుదల సందున ఏ విషపురుగులు వస్తాయోనని భయం బస్టాండ్ అన్న అభివృద్ధి పరుస్తే కూర్చుండేందుకు కుర్చీలు తాగేందుకు నీరు విద్యుత్ సౌకర్యం బస్సు రాకపోకలకు వివరాలు తెలిపేందుకు అధికారి అక్కడ లేకపోవడం వలన ఒక బూత్ బంగ్లా ఆ బస్టాండ్ దర్శనం ఇస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# రక్తదాన శిబిరం

ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి అధ్యక్షులు శ్యామ్ జన్మదిన వేడుకలు




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాయచోటి పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు శ్యామ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. వారి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని దీప బ్లడ్ బ్యాంకు నందు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్యామ్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.వారి తో పాటు సుజుకి షోరూం యజమాని రమేష్ రాజు,కోశాధికారి మనోహర్ రాజు,లయన్స్ సభ్యులు సంసీర్ వలీ,సురేష్,నవీన్,నాగార్జున రెడ్డి లు రక్తదానంచేశారు.అనంతరంఅక్కడే ఏర్పాటు చేసిన కేకు కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ షేక్ మహమ్మద్, మాజీ అధ్యక్షులు పెడబల్లి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు శ్యామ్ మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నా మిత్రులు రక్తదానం కార్యక్రమంనిర్వహించిస్వచ్ఛందంగారక్తదానంచేయడం చాలా సంతోషదాయకంఅన్నారు.రక్తం ఎంతో ఉపయోగకరం అని దానిని గుర్తించి రక్తదానం చేయడం మరొకరికి ప్రణా దానం చేయడమే అని గుర్తు చేశారు.లయన్స్ క్లబ్ ద్వారా నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా మని అటువంటి కార్యక్రమాలకు సహాయసహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.శ్యామ్ ఇటువంటి జన్మదినవేడుకలను మరెన్నో జరుపుకునేలా వారికి వారి కుటుంబ సభ్యులకి భగవంతుని ఆస్సీసులతో అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు తో పాటు వారి వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని వారి మిత్రులు ఆకాక్షించారు.

# మోతాదుకు మించినయూరియా వాడవద్దు ప్రకృతి వ్యవసాయం ముద్దు

స్పెషల్ ఆఫీసర్ సతీష్ కుమార్, తహసిల్దార్ పుల్లారెడ్డి



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం లోని బావికాడపల్లిగ్రామపంచాయతీలో జరిగిన రైతన్న అధిక యూరియా వాడొద్దన్నా అనే కార్యక్రమంలో పాల్గొన్నటువంటి స్పెషల్ ఆఫీసర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ అధిక యూరియా వాడడం వల్ల భూసారం క్రమంగాతగ్గిపోతుందని పంటలకు చీడ పీడల వృద్ధి పెరుగుతుందని,సేద్యపు ఖర్చులు పెరిగి లాభం తగ్గుతుందని అన్నారు. మండల తహసిల్దార్ పుల్లారెడ్డి మాట్లాడుతూ అధిక యూరియా వాడడం వల్ల మొక్క వేపుగా పెరిగి దిగుబడిని తగ్గిస్తూ దానితోపాటు నాణ్యత కూడా తగ్గుతుందని రైతులు దీనిని గ్రహించి పశువుల పేడను, చెట్ల ఆకుల నుండి పచ్చిరొట్ట ఎరువుగా తయారు చేసుకుని, జీవామృతాన్ని కూడా ఉపయోగించాలని అన్నారు. అంతేగాకుండా యూరియాకి బదులు నానో యూరియా లిక్విడ్ రూపంలో పంటలకు స్ప్రే చేసినచో మంచి ఫలితం వస్తుందని అన్నారు.ఇలాగ ప్రకృతి వ్యవసాయం అమలులోకి రావాలంటే మహిళలు, మహిళా సంఘాలు, అలాగే రైతులు కూడా గ్రూపులుగా ఏర్పడి ముందుకు రావాలని కోరారు.అగ్రికల్చరల్ ఏ.డి మణి మాట్లాడుతూ మీడియా వాడి భూములు నాశనం అయిపోతున్నాయని కాబట్టి సేంద్రియ ఎరువులు జీవామృతాన్ని బాగా ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, మస్తాన్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, అరె సుధాకర్ నాయుడు, కర్ణం రాజా నాయుడు, పచ్చాహరి,సంజీవ్‌గాంధీచవనఅంజి, ఓలేటి వెంకటాద్రి, కాపర్ల యానాదయ్య రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారు.



# యూటీఎఫ్ పుల్లంపేట నూతన కార్యవర్గ ఎన్నిక



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,పుల్లంపేట మండలం లోని,.మండల వనరుల కేంద్రము నందు..సాయంత్రం 4 గంటలకు యూటీఎఫ్ మండల శాఖ కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి రమణ మూర్తి,సీనియర్ నాయకులు సాంబ శివ రావు పరిశీలకులుగా వ్యవహరించారు.సమావేశానికి హాజరైన.. యూటీఎఫ్ కార్యకర్తలు పుల్లంపేట మండల శాఖ నూతన అధ్యక్షులుగా రఫీ,ప్రధాన కార్యదర్శిగా వెంకట రమణ,కోశాధికారిగా మాధవ మూర్తి ,గౌరవ అధ్యక్షులుగా వరద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కమిటీ ని అందరు సభ్యులు కరతాళ ధ్వనులతో ఆమోదించారు.నూతన కార్యవర్గ సమావేశములో అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ ప్రభుత్వము నుండి రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని, పీఆర్సీ..కమిటీని ఏర్పాటు చేసి,40 శాతం.మధ్యంతర భృతిని ప్రకటించాలని అన్నారు.ప్రధాన కార్యదర్శి రమణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడములో యూటీఎఫ్ ముందంజలో ఉంటుందని,ఈ ఫైలింగ్ఇంకా పూర్తి చేయని ఉపాధ్యాయులు తమకు తెలియ చేస్తే ఈ ఫైలింగ్ ఉచితంగా చేయిస్తామని అన్నారు.

# రైతులకు యూరియా కొరత లేకుండా చూడండి

– అధికారులకు మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి ఆదేశం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని వ్యవసాయ అధికారులకు మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి ఆదేశించారు.బుధవారం రామసముద్రం మండలం,మినికి పంచాయతీలో యురియా నిల్వలు, రైతులకు యురియా పంపిణీప సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండించే ప్రతి ఎకరాకు సరిపడా యురియా నిల్వలు ఉన్నాయని తెలిపారు.సాగుచేస్తున్న ప్రతి రైతుకు యురియా అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారన్నారు.అనంతరం మండల వ్యవసాయఅధికారికిఇతరసిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు.ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారిసిబ్బంది పాల్గొన్నారు.

# సిద్ధవటం మండలంలో ఘనంగా ముఖ్యమంత్రి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారా భువనేశ్వరమ్మ వివాహ వార్షికోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం ఉదయం పెళ్లిరోజు వేడుకలను ఘనంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మరియు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామానాయుడు వారు మాట్లాడుతూ మన విజనరీ లీడర్ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న శ్రామికుడు, అమరావతి రూపకర్త, పేద ప్రజల పాలిటి పెన్నిధి మన నాయకుడు చంద్రబాబు నాయుడు వారి కుటుంబ సభ్యులు కలకాలం ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు భోగభాగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆ



భగవంతున్ని ప్రార్థించారు. వారు అనుభవంతో కష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి దిశగా తీసుకు వెళ్తూ ప్రజల మన్ననలు పొందుతూరాష్ట్రపురోగతికికృషి చేయాలని మన సారా కోరుకున్నారు. రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహన కార్యదర్శి నాయుడు భాకరాపేట సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్‌నాయుడుఉపసర్పంచ్‌ప్రతినిధి నర్సింహారెడ్డి, మాధవరం 1 గ్రామంలోని బిట్టా వెంకటసుబ్బయ్య, బండి ఓబులేసు,మురళి రాయల్, జానపాటి సుబ్బరాయుడు చేపూరి నర్సింహులు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# విశ్వంలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా సాక్షరతకు ప్రాధాన్యం పెరుగుతున్న ఈ కాలంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం మనందరికీ జ్ఞానం విద్యను అందించడం ఎంత ముఖ్యమో గుర్తుచేస్తుంది.ప్రతి వ్యక్తి పాఠశాల చదువును మాత్రమే కాకుండా జీవన పాఠాలను నేర్చుకోవాలి. అక్షరాస్యతసమాజఅభివృద్ధిసమానత్వానికి పునాది. అందరికీ చదువు అభ్యాసం ద్వారా సమర్థులైన స్వతంత్రంగా జీవించేందుకు ఈ దినోత్సవం ప్రేరణగా నిలవాలని విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణారెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. ఈ దినోత్సవం సందర్భంగా మనం ప్రతిజ్ఞ తీసుకుందాం.ప్రతి వ్యక్తి సాక్షరత సాధించడానికివిద్యనుఅందుబాటులోకి తీసుకురావడానికి మనమంతా కృషి చేద్దామని డీన్ పబ్లిక్ రిలేషన్స్ పూజారి అంజప్పవిద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో విద్యపైన ఆసక్తి ప్రాముఖ్యతను కల్పించడానికి రెండు రకములైన పోటీలు నిర్వహించారు. అందులో మొదటిగా హస్య కథను చెప్పి మెప్పించడముజరిగింది.మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ ఏఐ,ఎంఎల్ బ్రాంచ్ చదువుతున్న హేన్య మొదటి బహుమతి గెలుచుకుంది.అదేవిధంగా మొదటి సంవత్సరంఇంజనీరింగ్‌సిఎస్సిబ్రాంచ్ చదువుతున్న పి.ముష్కాన్ రెండవ బహుమతి సాధించింది. తరువాతఇంజనీరింగ్‌మూడవ సంవత్సరం ఈసీఈ బ్రాంచ్‌చదువుతున్న హేమంత్ మూడవ బహుమతి సాధించాడు.తరువాత ఎన్‌ఎస్‌ఎస్ కో–ఆర్డినేటర్ అర్షద్ అలీ జరిపిన రాత పోటీలలో సుమారుగా 50మందివిద్యార్థులుపాల్గొన్నారు. ఇందులో మొదటి బహుమతి మూడవ సంవత్సరం ఇంజినీరింగ్ ఏఐడీఎస్ బ్రాంచ్ చదువుతున్న మునీర్ బాషా సాధించాడు.రెండవ బహుమతి ఎస్.తస్లీమ్ మూడో బహుమతి టి.సిహాబా సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ గౌస్ బాషా,డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ తిమ్మయ్యలు ప్రశంసాపత్రాలను అందజేశారు.



# మదనపల్లెకి విచ్చేసిన ఏపీ బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్

ఘనస్వాగతం పలికిన అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ముంబై దుర్గా – జిల్లాలో బెస్తల అభివృద్ధికి సహకారం అందించాలని విజ్ఞప్తి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్ బుధవారం మదనపల్లి పట్టణం,దేవత నగర్ నందు గల బెస్త సాధికార కమిటీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ముంబై దుర్గా నివాసానికి విచ్చేశారు. ముందుగా బొమ్మన శ్రీధర్ బాబుకు రాజంపేట పార్లమెంట్ బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు ముంబై దుర్గా ఆధ్వర్యంలో బెస్త కులస్తులతో కలసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఆయన పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో బెస్తకులస్తులకు ఇచ్చిన హామీల అమల్లో భాగంగా ప్రతి సొసైటీకి పనిముట్లు అందించి బెస్త కులస్తులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలో బెస్తల సమగ్ర అభివృద్ధికి



సహాయసహకారాలుఅందించడంతోపాటు అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకు రుణాలు అందేలా చూడాలని ముంబై దుర్గా కోరారు.జిల్లాలో కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బెస్త సామాజిక వర్గాన్ని కలు పుకుని ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు,ప్రతిపక్షాలఆరోపణలను తిప్పికొట్టడంజరుగుతోందనిపేర్కొన్నారు.జిల్లాలో నెల కొన్నవర్షాభావపరిస్థితులదృష్ట్యా ప్రభుత్వం, కార్పొరేషన్‌ద్వారాఆదుకోవా లని కోరారు. అనం తరం కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మన శ్రీధర్ బాబుకు పుష్పగుచ్ఛంఅందజేసి శాలువాతో ఘనంగా సన్మానించడంజరిగింది.ఈ కార్యక్రమంలో పొన్న దుర్గ, మురళి,లాయర్‌రమణమూర్తి, మల్లికా ర్జున, మల్లెలరమేష్,ప్రసాద్,మురళి,చలపతిలు పాల్గొన్నారు.

# మహిళల భద్రత సాధికారతపై సంకల్ప కార్యక్రమం

మహిళల సాధికారత కోసమే మిషన్ శక్తి పథకం – జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** మహిళల భద్రత మరియు సాధికారతను పెంపొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం మిషన్ శక్తి పథకాన్ని ప్రారంభించిందని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ శక్తి పథకంలో భాగంగా సంకల్ప కార్యక్రమాన్ని జిల్లాలో సెప్టెంబర్ 2 నుండి సెప్టెంబర్ 12 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా బుధవారం రాయచోటి కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్‌ఎస్ హాల్ నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళల భద్రత మరియు రక్షణ కోసం ప్రభుత్వం వివిధ రకాల పథకాలను, చట్టాలను, ఏర్పాటు చేయడం జరిగిందని వీటన్నింటి పై అవగాహన, సద్వినియోగం చేసుకోవడం కోసం మిషన్ శక్తి పథకంలో భాగంగా సంకల్ప కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాల నందు బేటీ బచావో బేటీ పఢావో,మహిళలభద్రత, చట్టపరమైన అవగాహన, ఉన్నత విద్య, వృత్తి శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, మహిళలుకౌమారబాలికలఆరోగ్యము, పోషకాహారం, సమాజంలో జరిగే క్రైమ్‌లు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే సమాజంలో మన చుట్టూ మహిళలపై జరిగేఅక్రమాలను ప్రశ్నించే విధంగా, చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా మహిళలు ముందుకు రావాలనికోరారు.అలాగేఈఅవగాహన కార్యక్రమాల నందు సిడిపిఓలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు ముందుగా పూర్తి అవగాహన కలిగి ఉండాలని అలాగే వారికి అవగాహన కల్పించే సమయంలో అందరికీ చేరే విధంగా వివిధ రకాల మాధ్యమాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిని హైమావతి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, సిడిపిఓలు,ఆశా వర్కర్లు, అంగన్వాడీ లు తదితరులు పాల్గొన్నారు.



# ఆలోచింపజేసిన ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

– శ్రీజ్ఞానాంబికా డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు, చైతన్య ర్యాలీని నిర్వహించారు.బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా డియంహెచ్చ్,నోడల్ ఆఫీసర్,సైకియాట్రిస్ట్ డాక్టర్ పి.ఉదయ్ కిరణ్,2 టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.రాజారెడ్డి,ప్రిన్సిపాల్ శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల రమాదేవి,మోటివేషనల్ స్పీకర్ డీజీ రామమూర్తి, డిఎంహెచ్చ్ క్లినికల్ సైకాలజిస్ట్ రాధికా,సైకియాట్రిక్ సోషల్ వర్కర్ గౌతమిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో అధికారులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణపై అవగాహన కల్పిస్తూమానసికఆరోగ్యప్రాముఖ్యత గురించి వివరించారు.2025 సంవత్సరానికి(ఆత్మహత్యపై దృక్కోణం మార్చడం) అనే థీమ్‌ను విద్యార్థులకు పరిచయం చేశారు.అత్యవసర పరిస్థితుల్లో టెలీ హెల్ప్‌లైన్ 14416 ద్వారా తక్షణ సైకియాట్రిక్ సహాయం పొందవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. ఇందులో భాగంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతి

– మిట్స్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) వారు ఆన్లైనులో ఈఏపీసెట్ (ఈఏపీసెట్) ప్రాక్టీస్ పరీక్ష – 2025లో ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 5 వేల చొప్పున నగదు బహు మతిని బుధవారం యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ అందజేశారు.షేక్ సాబీర్,సి.రాంచరణ్,డి సయ్యద్ సోహైల్,టి.హరీష్, వి.మధు చరణ్,షేక్ యాదుల్లా,బి.వెంకటేశ్వర్లు,వి.టాగోర్,సయ్యద్ మహమ్మద్, ఎం.శ్రీలిఖితలకు ఈ బహుమతిని అందజేసినట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్ర మంలో రిజిస్ట్రార్ డి.ప్రదీప్ కుమార్,సీనియర్ మేనేజర్ మారుతీ ప్రసాద్,రియాజ్ అలీ,జి.శ్రీనివాస్,ముస్తఫాలు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులకు అంబేద్కర్ ప్రతిభ అవార్డుల ప్రదానం

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఎన్జీవో హెూం నందు బ్రిడ్జి ఇండియా సొసైటీ ప్రథమ వార్షిక సర్వసభ్య సమావేశం బుధవారం అధ్యక్షులు కె.రాజేంద్రన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ డిజిపి రాధాకృష్ణ ఐపీఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా 10వ తరగతి నందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 7 మంది విద్యార్థులకు చైర్మన్ చేతుల మీదుగా అంబేద్కర్ ప్రతిభ అవార్డులను ప్రదానం చేశారు.అదేవిధంగా గురుకులంలో ప్రవేశం పొందిన 12 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంస్థను ప్రారంభించి ఒక సంవత్సరం కావస్తోందని,ఈ సంవత్సరకాలంలో 8 కార్యక్రమాలను నిర్వహించి పలువురు పేద పిల్లలకు సహాయ సహకారాలందించా మన్నారు. ఈ సమావేశానికి ప్రధాన కార్యదర్శి ముని వెంకటప్ప కోశాధికారి,ఏవి రమణ,సంస్థ సభ్యులు ముత్యాలు,కుమారస్వామి,బీసీ రెడ్డి,ఎర్రయ్య ,రెడ్డప్ప,సుధాకర్,ఎల్ఐసి సహదేవ రెడ్డి,రమణ,డి.ఎస్.ఎస్ నరసింహులు, సిపిఎం శ్రీనివాసులు,రామలింగప్ప,గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఆదిత్యలో విదేశీ విద్యావకాశాలపై అవగాహన సదస్సు

– హాజరైన యస్ విసాస్ డైరెక్టర్ విశ్వా కె.రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో విదేశీ విద్యావకాశాలపై అవగాహన సదస్సు నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్‌కు చెందిన ఎస్ విసాస్ డైరెక్టర్ విశ్వా కె.రెడ్డి హాజరై,విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశ విధానం,స్కాలర్‌షిప్‌లు,వీసా ప్రక్రియలు,ఖర్చుల వివరాలు,అలాగే ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్యా అవకాశాలు మరియు కెరీర్ అవకాశాలపై విలువైన సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన ప్రణాళిక మరియు క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి అంతర్జాతీయ స్థాయి విద్యను సులభంగా సాధించవచ్చని పేర్కొన్నారు.డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామ లింగారెడ్డి మాట్లాడుతూ గ్లోబల్ కెరీర్ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు ప్రతిభను,కృషిని పెంపొందించుకోవాలనిసూచించారు.ప్రిన్సిపాల్ డాక్టర్‌పి.రాయుడువిద్యార్థులుతమభవిష్యత్తునుతీర్చిదిద్దుకోవడానికి ఈ తరహా అవగాహనకార్యక్రమాలనుఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలోడీన్అకాడమిక్స్ డాక్టర్ వివిఎన్ భాస్కర్,కెరియర్ గైడెన్స్ సెల్ కోఆర్డి నేటర్ కె.ఈశ్వర్ రెడ్డి,విభాగాధిపతులు,అధ్యాపకులువిద్యార్థులు పాల్గొన్నారు.



## పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా రోషన్ బాధ్యతలు స్వీకరణ



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ఎస్ఎండి రోషన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలోగూడూరు ఆర్టీసీ డిపోలో అసిస్టెంట్ మేనేజర్ గా పని చేస్తూ పదోన్నతి పై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయా ణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీబస్సులు అందుబాటులో ఉంటాయని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా లాంటి ఇబ్బం దులు ఉన్న తమ దృష్టికి తేవాలని ఆయన తెలిపారు.గతంలో ఇక్కడ పనిచేస్తున్న డిఎం నిర్మల బదిలీపై తిరుపతిలోని ఆర్ఎం కార్యాలయంలో ఈడిగా వెళ్లారు.

## స్కూల్ గేమ్స్ కార్యదర్శులుగా నాగరాజు,ఝాన్సీరాణి నియామకం





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల స్కూల్ గేమ్స్ కార్యదర్శుల నియామక పత్రాన్ని రాష్ట్ర విద్యాశాఖ కమి షనర్ విజయరామరాజు నియా మక ఉత్తర్వులు జారీ చేసినట్లు అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి కె.సుబ్రమణ్యం తెలిపారు.అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం సిటిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు వై.నాగరాజు,కలకడ మండలం,కోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు ఝాన్సీరాణిని ఎంపిక చేసి ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా విద్యాశాఖ తెలిపారు.వీరు పాఠశాల క్రీడా సమాఖ్యకు సంబంధించిన అండర్ -14, అండర్ -17 విభాగాల బాల బాలికలక్రీడలనిర్వహణలో,జట్లఎంపిక,స్కూల్ గేమ్స్ నందు పాల్గొనే విధంగా తమ విధులు నిర్వర్తిస్తారని తెలియజేశారు.మొట్టమొదటి సారిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బాలికల భద్రత సంరక్షణ దృశ్య క్రీడలలో పాల్గొన్నప్పుడు మహిళల స్కూల్ గేమ్స్ కార్యదర్శిని నియమించి వారి భద్రతకు ఎక్కువ శాతం ప్రాధాన్యతనిస్తూ క్రీడల్లో పాల్గొనేందుకు తీసుకునే చర్యల్లో భాగంగా మహిళా సెక్రటరీని నియమించడం జరిగిందని రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి భానుమూర్తి రాజు,కమిషనర్ విజయరామరాజు తెలియ జేశారు.

## బడ్జెట్,వ్యయ అంచనా,వనరుల కేటాయింపులపై విద్యార్థులకు అవగాహన

– మిట్స్ యూనివర్సిటీలో అతిథి ఉపన్యాసం – హాజరైన ప్రొఫెసర్ డాక్టర్ సాయిరామ్ మోటూరి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీఅండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ లోని ఎం.బి.ఏ విభాగము వారు కాస్ట్ మేనేజ్మెంట్ ఇన్ ఆక్షన్ యూసింగ్ లిగోఅనే అంశంపై బుధవారం వర్క్‌షాప్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా శ్రీసిటీలోని క్రియా విశ్వవిద్యాల యంలోని (ఐఎఫ్ఎం ఆర్) గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో అకౌంటింగ్ మరియు ఫైనాన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న డాక్టర్ సాయిరామ్ మోటూరి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం.బి.ఏ విద్యార్థులకు ఆర్థిక ప్రణాళిక,వనరుల వినియోగం ప్రాజెక్ట్ అమలుపై ఆచరణాత్మక అంతర్దృష్టులను అందించడంఈగెస్ట్‌లెక్చర్‌యొక్కముఖ్య ఉద్దేశమ న్నారు.విద్యార్థులకు బడ్జెట్,వ్యయ అంచనా, వన రుల కేటాయింపు మరియు విలువ సృష్టి యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఇంటరాక్టివ్ పద్ధతిలో అర్థం చేసుకోవడానికి వీలుగా ప్రాక్టీకల్ గా విద్యా ర్థులకు అవగాహన కల్పించారు.ఆధునిక టెక్నాలజీ ఆధారిత వ్యాపార వేదికలు,డిజిటల్ మార్కెట్ ట్రెండ్స్,ప్రభుత్వ స్టార్టప్ ప్రోత్సాహక పథకాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ భానుశ్రీ రెడ్డి,డాక్టర్ గీత దేవి,కో–ఆర్డినేటర్ జ్ఞాన ప్రసూన,విద్యార్థులుఅధ్యాపకులు పాల్గొన్నారు.



## ఆటో స్టాండ్‌గా మారిన ఆర్టీసీ బస్టాండ్





**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు ఆర్టీసీ బస్టాండ్ ఆటోలో స్టాండ్‌గా మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ కు బుధవారం అనంతపురంలో స్త్రీ శక్తి మహా సభకు హాజరయ్యారు. అనంతపురం ప్రాంతంలో జన సమీకరణ నిమిత్తం సుమారు రెండు లక్షల మంది మహిళలు హాజరవుటకు పీలేరు డిపో నుండి 8 0శాతం బస్సులు మంగళవారం ఉదయం అనంతపురం వెళ్లాయి. బుధవారం సభ ముగిసిన తర్వాత మహిళలను వారి వారి గమ్య స్థానాలను బుధవారం సాయంత్రం చేరవేశారు. ఇక్కడ బస్సులు లేని విషయం డిపో మేనేజర్ నిర్మల ప్రయాణికులకు ముందస్తు తెలపనందున



సుమారు 60 ఆటోలు బస్టాండ్ ఆవరణంలోకి వచ్చాయి. ప్రయాణికులను గమ్యస్థానం చేర్పిం చుటకు ఆటో డ్రైవర్లు నిలువు దోపిడీ చేశారు. బస్టాండ్ ఆవరణమంతయు ప్రయాణికులతో నిండిపోయింది. అందరూ చాలా ఇబ్బందులు పడ్డారు. విచారణ అధికారి కూడా తన సీట్లో కూర్చోలేదు. మైకు ద్వారా ఉన్న విషయాన్ని ప్రయాణికులకు తెలుపుటలో విఫలమయ్యారు. డిపో మేనేజర్ నిర్మలను వివరణ నిమిత్తం చరవాణి ద్వారా ప్రయత్నించగా ఆమె బదులు ఇవ్వలేదు.

## తక్కువ ఖర్చుతో భూసారాన్ని పొందవచ్చు

వ్యవసాయ అధికారి నాగలక్ష్మి



**రాజంపేట మేజర్‌న్యూస్:** తక్కువ ఖర్చుతో రైతు లు సాగు చేసే పంటల్లో అధిక దిగుబడి పొంద వచ్చనివ్యవసాయశాఖ అధికారి నాగలక్ష్మి అన్నారు. బుధవారం రాజంపేట మండల కేంద్రంలోని కొల్లా వారి పల్లి, మిట్టమీదపల్లి గ్రామపంచాయతీలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు రైతులకు యూరియా వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవన ఎరువులు అజోబక్టర్, రైజోబియం వాడడం వలన తక్కువ ఖర్చుతో నత్రజని లభ్యం మరియు భూసారం పొందవచ్చు అని 20 నుండి 25% నత్రజనిని ఆదా చేయవచ్చు అని తెలిపారు. అలాగే నానో యూరియాను పై పాటుగా పంట కాలంలో రెండు మూడు దఫాలుగా పిచికారి చేయడం వలన 80 శాతం నత్రజని పెంచడమే కాకుండా పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గించుకోవచ్చు అన్నారు. దిగుబడిలో ఎటువంటి తగ్గుదల ఉండదని వాడిని రైతులు కూడా తెలిపారని రైతులకు తెలియ జేశారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ గురు ప్రకాష్ మాట్లాడుతూ యూరియా అధిక మోతాదులో వాడడం వలన భూసారం క్రమంగా తగ్గిపోతుంది అలాగే పంటలకు చీడపీడల ఉధృతి పెరిగి సేద్య ఖర్చులు పెరిగి లాభం తగ్గుతుంది అని తెలియ జేశారు. ప్రకృతి వ్యవసాయం పద్ధతులు పాటిం చడం వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేఅవకాశంఉంటుందని తెలిపారు . ఈ కార్య క్రమంలోవిలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ మల్లేష్, పంచాయతీ సెక్రెటరీస్ శ్రీధర్, చంద్ర శేఖర్, సోమశేఖర్ రెడ్డి, హరిప్రసాద్ రైతులు పాల్గొన్నారు.

## మేడా రఘునాథ్ రెడ్డిపై ఎల్లో మీడియా దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

– వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లె గ్రీష్మంత్ రెడ్డి

**నందలూరు మేజర్‌న్యూస్:** నిన్న జరిగినటు వంటి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి క్రాస్ ఓటింగ్ కు పాల్పడ్డారని ఎల్లో మీడియాలో దుష్ప్రచారం చేయడం దారుణమని నందలూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లె గ్రీష్మంత్ రెడ్డి ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైయస్ఆర్ కుటుంబానికి మరీ ముఖ్యంగా వైయస్ జగన్‌కి అత్యంత సన్నిహితంగా ఉండే నాయకుల్లో మేడా రఘునాథ్ రెడ్డి ముందు వరుసలో ఉంటారని, అటువంటి వారిపై ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ వోటింగ్ కు పాల్పడ్డారని, అవాస్తవమైన వార్తలను ప్రచారం చేయడం హేయమైన చర్యగా మా పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ఇదివరకే ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ని కలిసినందుకు, మేడా రఘునాథ్ రెడ్డి పూర్తి వివరణ ఇవ్వడం జరిగిందని, కేవలం మర్యాద పూర్వకంగానే కలవడం జరిగిందని ఆయన తెలియజేసిన సరే, ఎల్లో మీడియా కావాలనే ఉద్దేశపూర్వకంగానే ఆయనపై బురదజల్లడం మంచి పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన 11 మంది ఎంపీలు పార్టీ విధి విధానాలకు అను గుణంగానే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఇటువంటి



దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన హెచ్చరించారు.ఈ యొక్క కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పంచాయతీ వింగ్ అధ్యక్షులు, నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ మాజీ 7 వార్డ్ మెంబర్ ముమ్మడిశెట్టి సుధాకర్, మండల మైనారిటీ సీనియర్ నాయకుడు షేక్ మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు..

# దళిత రణభేరి కరపత్రం ఆవిష్కరణ



**వీరబల్లి,మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లి మండలంలో అంబేద్కర్ విగ్రహం వద్ద 24 న విజయవాడలో జరిగే దళిత రణభేరి కరపత్రాలు బహుజన్ సమాజ్ పార్టీ అన్నమయ్య జిల్లా రాజంపేట ఇంచార్జ్ వెంకట రమణ, బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24న ధర్నా చౌక్, గాంధీనగర్, విజయవాడ లో బహుజన్ సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే దళితుల రణభేరి కార్యక్రమానికి దళిత బిడ్డలు తరలిరావాలని కోరారు. రాష్ట్రంలో రెండు అధికార కులాల మధ్య దళితులు నలిగిపోతున్నారు. ఒకరి పోతే మరొకరు చొక్కాలు మార్చుకున్నట్లుగా అధికారాన్ని మార్చుకుంటూ తమ తమ అధికార పీఠాన్ని పదులపరుచుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దళితులపై జరిగిన సంఘటనలు గుర్తుకు తెచ్చుకోవాలి. టిడిపి కూటమి ప్రభుత్వంలో దళితులపై జరిగిన సంఘటన గుర్తు తెచ్చుకోవాలి. ఇలా చెప్పుకుంటూ పోతే దళితుల మహిళల యువకులపై జరిగిన సంఘటనలు మరెన్నో ఉన్నాయి. టిడిపి ప్రభుత్వమైనా, వైసిపి ప్రభుత్వం అయినా, ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ దళితులపై హత్యలు, అత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలు, ఆగడం లేదు. పదుల సంఖ్యలో హత్యలు, వందల సంఖ్యలో మానభంగాలు, వేల సంఖ్యలో దౌర్జన్యాలు, ఆక్రమణలు జరుగుతున్న అంటి ముట్టినట్లు ఈ చెంచాలు కాలం నడుస్తుంది.. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకం చేసి చదువుకున్న వారి ద్వారా బహుజన సమాజానికి అవగాహన కల్పించాలి. అంబేద్కరిజం సిద్ధాంతంగా మాన్యవర్ కాన్సిరాం స్థాపించిన బహుజన సమాజ్ పార్టీ మాత్రమే బహుజన కులాలకు ఏకైక ప్రతినిధిగా భారత దేశంలో అధికార ఫలితాలను అందించింది. బహుజన కులాల ప్రతినిధులను చట్టసభలకు పంపి బెహన్ మాయావతి నాయకత్వంలో ఆయా కులాలపై జరుగుతున్న దౌష్టికాలను ఎండగట్టాడు .బెహన్ మాయావతి అధికార పగ్గాలు చేపట్టి అన్ని వ్యవస్థలను సక్రమ రీతిలో పని చేయించింది. లా అండ్ ఆర్డర్ న కంట్రోల్ చేసిన ఘనత బిహేన్ జి కి మాత్రమే సొంతం. బెహన్ మాయావతి నాయకత్వంలో బిఎస్పి ఆంధ్రప్రదేశ్‌లో దళితులపై జరుగుతున్న ఆకృత్యాలకు నిరసనగా పోరాటం చేస్తుంది. దళితులపై జరుగుతున్న దాడులు అగేంతవరకు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయం సిద్ధించే వరకు, మాన్యవర్ కాన్షిరాం కలలు నిజం చేసేందుకు బహు జనులంతా ఏకమై ఈ పోరాటాలనుకొనసాగించాలనికోరారు. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పెద్దివిటి నరసింహులు, వి ఆర్ డి ఎస్ సురేంద్ర రెడ్డి, బిఎస్పి రాయచోటి అధ్యక్షుడు నాగేశ్వర్, బహుజన బిడ్డలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి డైరెక్టర్ కు ఘనంగా సత్కరించిన ముస్లిం మైనార్టీ నేతలు

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని మాధవరం,1 గ్రామంలో బుధవా రం రాత్రి మహబూబ్ నగర్ ముస్లిం మైనారిటీ నాయకులు టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ వీరభద్రుడు ఏపీ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా ఆయనకు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ డైరెక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యవర్గం సూచన మేరకు టీడీపీ రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి



చేస్తామన్నారు. రాబోయే స్థానిక ఎలక్షన్లో కూటమి పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను వాడండి

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో మండలం లోని ప్రకృతి వ్యవసాయరైతులు, సిబ్బంది పండించిన ఆకు కూరలు, కూరగాయలు మరియు చిరు ధాన్యలు తో స్టాల్ ఏర్పాటు చేయడం చేశారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ పద్మావతి మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానం లో పంటలు పండించాలని, రసాయనిక పురుగుమందులు లేని ఆహార పదార్థ లు వాడటం వలన మన ఆరోగ్యం కాపాడు కొంటామని వివరించారు.అనంతరం పెద్దినేని కాల్వ, రాయవరం గ్రామాల్లోజరిగిన సమావేశంలలో రాయచోటి డివిజన్ ఏడిఏ మేడం శ్రీలత మాట్లాడుతూ నేడు రైతులు విపరీతమైన యూరియా వాడకం పొలాలు యందు చేయడం వలన, పంటలు సరిగా రాక నష్టపోవడం జరుగుతుందని, కావున ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానం లో



నవ ధాన్యలు ఇరవైనుండి ముప్పై రకాలు భూమి లో వేయడం. వలన భూమి సారవంతం అవుతు ందని, అలాగే భూమిగుల్ల బారి వానపాములు అభివృద్ధి చెందుతా యని వివరించారు. పిమ్మట మండలప్రత్యేక అధికారి సురేష్ కుమార్ వివరిస్తూ మన పూర్వికులు పొలం చుట్టూ ఉన్నా వేప, కానుగ, జిల్లేడు ఆకులు ను పొలం లో వేసి కలియదున్నీ వ్యవసాయం చేసేవారని, అప్పట్లో వారికి ఎటువంటి జబ్బులు రాలేదని, ఆయాస్సు కూడా పెరిగేదని, కావున ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానం అవలంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, పి. ఆంజనేయులు, సి ఆర్ పి ఆంజనేయులు, ఐసీఆర్పీ లు రామచంద్ర, శివరాం ప్రసాద్, వీర నాగయ్య ఆత్మ సిబ్బంది. బిఆర్‌సి ఓనర్ ఎస్. వెంకటయ్య, యూనిట్ ఇంచార్జులు రాంమోహన్ ఆంజనేయులు, మోడల్ మేకర్ రామాంజనేయులు,ఐసిఆర్‌పి,రైతులు పాల్గొన్నారు.

# టి.బి.వ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలించాలి

### డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** టి.బి వ్యాధిని దాచకూడదని,ఓడించాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ,టి.బి పర్యవేక్షకులు ప్రభాకరలు పేర్కొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ,టి.బి పర్యవేక్షకులు ప్రభాకర్లు మదనపల్లి అర్బన్ పట్టణంలో చైతన్య జూనియర్ కళాశాల,వివేకానంద మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులకు టి.బి వ్యాధిపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ టి.బి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు,ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగత్రాగే వారిని,మద్యం సేవించే వారిని,గతంలో టి.బి బారిన పడి నయమైన వారిని,హెచ్ఐవి పాజిటివ్ వారిని,బిఎమ్ఐ 18 కంటే తక్కువ ఉన్న వారిని,గర్భవతులను,షుగర్



ఉన్న వారిని,దీర్ఘాకాలిక జబ్బులు ఉన్న వారిని గుర్తించి వారికి గళ్ళ పరీక్షలు నిర్వహించి,వారికి పాజిటివ్ వచ్చిన యెడల ఆరునెలల చికిత్స ఉచితంగా ప్రారంభించడం జరుగుతుం దన్నారు. చికిత్స సమయంలో రోగి ఖాతాలో రూ.వెయ్యి జమ చేయడం జరుగుతుందని తెలిపారు.మంచి పౌష్టికాహారం తీసుకోవడం కోసం ఈ పైకం వారికి ఇవ్వడం జరుగుతుందని వివరించారు.టి.బి రోగులకు పౌష్టికాహారం అందించడానికి వారిని దత్తత తీసుకోవడానికి పోషన్ మిత్రలు ముందుకు రావాలాన్నారు.విద్యార్థులకు అవగాహన కల్పించి వారిచే టి.బి ముక్త్ భారత్ ప్లేకార్డ్స్ ప్రదర్శన చేస్తూ ప్రతిజ్ఞచేశారు.ఈ కార్యక్రమంలో చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్,హెచ్.ఎం,ఉపాధ్యాయ బృందం, టి.బి.యూనిట్‌సిబ్బందిశాంతి,సుశీల, వనజ ,తరుణ్ ఏఎన్ఎమ్ సరిత,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# 15 రోజుల్లోగా సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలి

### కమిషనరుకి ముందస్తు నోటీస్ అందించిన యూనియన్ నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** గ్రామ,వార్డ్ సచివాలయం ఉద్యోగుల జేఏసీ ఆదేశాల మేరకు గ్రామ,వార్డ్ సచివాలయం ఉద్యోగుల సమస్యలను 15 రోజుల్లోగా పరిష్కారం చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో మదనపల్లె మునిసిపల్ కమిషనర్ ప్రమీలకి బుధవారం ముందస్తు నోటీస్ అందచేశారు.ఈ సందర్భంగా గ్రామ, వార్డ్ సచివాలయం ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గుడి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం సచివాలయం ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులకు 3 నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని,స్పష్టమైన జాబ్ కల్పించాలని,ప్రమోషన్ ఛానల్ కల్పించాలని,స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు.సచివాలయం ఉద్యోగులకు వాలంటీర్ విధులు చేయాలనే ఆదేశాలను వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు.పై సమస్యలను 15 రోజుల్లో పరిష్కారం చేయాలని,లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళనలు,సమ్మెలు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు,లీలావతి,శరత్ రెడ్డి,విజయకుమార్‌రెడ్డి,ఆనంద్, హరి, శంకరమ్మ,అనిత,రామాంజులు,కిరణ్‌కుమార్‌అధికసంఖ్యలోఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్‌ఐ మండల స్థాయి ఆటల పోటీలు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పాఠశాలలకు చెందిన పిఈటి, పిడి ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో ఎస్ జి ఎఫ్ ఐ 2025/26 ఎస్ జి ఎఫ్ అండర్ 14 మరియు17 బాల బాలికలకు చదరంగం మరియు యోగ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను డివిజన్ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు. అలాగే నేడు అనగా11తేది స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్, కోకో మరియు 12వ తేదీ సోంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కబడ్డీ మరియు షటిల్, బ్యాడ్మింటన్ , 16వ తేదీ దేవుల చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అట్లాటిక్స్ జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 శంకరయ్య,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కవిత, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులుకృష్ణారెడ్డి,వ్యాయామఉపాధ్యాయులు అంజప్ప, శేషారెడ్డి, సరోజమ్మ, ముషహిద్ హుస్సేన్, జ్యోత్స్న, రేష్మ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి పిల్లలకు బ్యాగుల పంపిణీ

**కలికిరి మేజర్‌న్యూస్:** ఐసిడిఎస్ ప్రాజెక్టు వాల్మీకిపురంవారి ఆధ్వర్యంలో బుధవారం కలికిరి మండలం గుట్టపాలెం అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు రాష్ట్రీయ గ్రామీణ సాక్షారత్ మిషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అరుంధతి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని రకాల సేవలు అందిస్తుందని పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ గ్రామీణ సాక్షారత్ మిషన్ తరపున ఎస్ రామచంద్రయ్య, జి పద్మనాభయ్య,ఎస్ పద్మనాభయ్య, సి రెడ్డప్ప, ఆర్ వెంకటరెడ్డి, ఎస్నా గభూషణ,అమర్నాథ్ మరియు చేనేత కార్మికులు స్కూల్ హెచ్ఎం మల్లారెడ్డి, అంగన్వాడీ టీచర్లు ఎస్ నూర్జహాన్, హెల్పర్ ఎస్ సరిత, పంచాయతీ సెక్రెటరీ తిమ్మారెడ్డి పాల్గొన్నారు.



# ఎంబీఏ కెరీర్ విజయానికి కొత్త దిశలు



### అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ప్రత్యేక అతిథి ఉపన్యాసం

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట అన న్మమాచార్య విశ్వవిద్యాలయం, మేనేజ్‌మెంట్ విభాగంఆధ్వర్యంలో బుధవారం నావిగేట్ యువర్ ఎంబీఏ కెరీర్: లేటెస్ట్ టూల్స్ ట్రెండ్స్ అండ్ స్ట్రాటజీస్‌ఫర్ లాండింగ్ ది రైట్ రోల్ అనే శీర్షికతో అతిథిఉపన్యాసాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య వక్తగా శ్రీ ఏవి రాజేష్, సీనియర్ మేనేజర్ – ఫైనాన్షియల్ మోడలింగ్ రిపోర్టింగ్, వెనోడో కార్పొరేషన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులు తమ కెరీర్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలి, తాజా పరిశ్రమ ట్రెండ్లు, అవసరమైన నైపుణ్యాలు, అలాగే ఉద్యోగ అవకా శాలను పొందేందుకు అవసరమైన వ్యూహాలపై విలువైన సూచనలు అందించారు. వ్యక్తిగత సామర్థ్యాలను పరిశ్రమ అవసరాలకు సరిపోల్చడం, డిజిటల్ టూల్స్ ద్వారా నైపుణ్యాలను మెరుగుపరచడం, డేటా ఆధారిత నిర్ణయాలు తీసు కోవడం వంటి అంశాలను ఆయన ప్రత్యేకంగా వివరించారు. ఎంబీఏ గ్రాడ్యుయేట్ల కోసం ఎదుగుతున్న కెరీర్ మార్గాలు, డిజిటల్ సాధనాలు, సర్టిఫికేషన్ల ద్వారా నైపుణ్యాభివృద్ధి, నెట్‌వర్కింగ్ వ్యక్తిగత బ్రాండింగ్ వ్యూహాలు, ఇంట ర్వ్యూల కోసం సిద్ధమవ్వడం పనితీరు అంచనావిధానాలు వంటి అంశాలపై విద్యార్థులకు విలువైన సూచ నలుఅందించారు.ఉపన్యాసం అనంతరం, విద్యా ర్థులు ఆసక్తిగా ప్రశ్నలు అడిగి, తమకెరీర్ అభి వృద్ధికిమార్గదర్శకత్వంపొందారు. ఈ కార్యక్రమా నికి అన్న మాచార్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఈ. సాయిబాబా రెడ్డి హాజరై, ఈ తరహా అతిథి ఉపన్యాసాలు విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తా యని, పరిశ్రమలో జరుగుతున్న తాజా పరిణామాలను అర్థం చేసు కోవడానికి ఇది మంచి వేదిక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అన్నమాచార్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ ఈ సాయి బాబా రెడ్డి, స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ టి నవనీత, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి

### ఎంపీడీవో హరి నారాయణ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల అభివృద్ధి కార్యాల యంలో బుధవారంమండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి హరి నారాయణహౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణలు త్వరగా పూర్తి చేయాలని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనను పర్యవేక్షనా పనుల వేగవంతం చేయాలని సిబ్బందికి తెలిపారు. గృహ నిర్మాణాల పురోగతిని మెరుగుపరచాలని, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను రోజువారీ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. హౌసింగ్ వంటి ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాలలో పనులు ఎంతవరకు పురోగమించాయో ఆరా తీశారు.గృహ నిర్మాణాలతో పాటు విద్యుత్, తాగునీరు, డ్రెయిన్లు, అప్రోచ్ రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు అందరికీ అందేలా చూడటం,పనులు వారాంతపు లక్ష్యాలకు అనుగుణంగా వేగంగా కొనసాగేలా చూసేందుకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కార్యదర్శులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పెన్షన్ పంపిణీ : ఎంపీడీవో హరి నారాయణ

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సోంపల్లి పంచాయతీలో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు బుధవారం ఎంపీడీవో హరి నారాయణ మరియు డాక్టర్ లోకేష్ బృందం ఆధ్వర్యంలో గ్రామాలలో పెన్షన్ కు అర్హులైన వారికి ఆరోగ్య పరీక్షలు జరిపి అంగడివారిపల్లికి చెందిన కె రమణప్ప, టి రెడ్డి కీర్తన అర్హులుగా గుర్తించి వారికి పెన్షన్ పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో వైద్య సిబ్బంది బి మంజుల, ఇందిరమ్మ, శైలజ, ఖాదర్ బాషా, ఆశా వర్కర్లు అనిత, రమణమ్మ, స్థానిక గ్రామస్తులు ఎర్రగుడి సురేష్, రఫీ, షఫీ, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉపాధ్యాయురాలిగా తలపుల రేవతి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం ఆర్ రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల ప్రకటించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా తలపల రేవతి జిల్లా అధికారుల చేతుల మీదుగా పురస్కారాన్ని బుధవారం అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులుసివిసత్యనారాయణఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో ఆమెను సన్మానించారు.పాఠశాలఅభివృద్ధి,విద్యార్థుల విద్యాభివృద్ధికి చేసిన కృషికి గుర్తి ంపుగాఈఅవార్డుదక్కిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వృత్తి విద్యల ద్వారా ఉపాధి పొందవచ్చు




### గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ పార్థసారధి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** పాఠశాల విద్య ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా ఓబులవారిపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ విద్యార్థినులు రైల్వేకోడూరు గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి బాలికలకు టైలరింగ్ వృత్తి, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులపై అవగాహన కల్పించి యునిఫామ్, బ్లేజర్ డ్రెస్ కటింగ్ విధానాలను వివరించి విద్యార్థినులతో కుట్టిపించారు. విద్యతో పాటు వృత్తి విద్యలపై కూడా అవగాహన కలిగి భవిష్యత్తులో వినియోగించుకోవాలన్నారు.పాఠశాలల్లో కూడా ట్రస్ట్ ద్వారా వృత్తి విద్యలపై శిక్షణ ఇస్తామన్నారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ వృత్తి విద్యా అధ్యపకురాలు యం.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బాలికలకు వృత్తి విద్యలలో రాణించుటకు ఇటువంటి సందర్శనలు ఉపయోగపడతాయని, మా విన్నపాన్ని మన్నించి ట్రస్ట్ ద్వారా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ బాలికలకు టైలరింగ్ శిక్షణ ఇచ్చుటకు అంగీకరించి ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఓబులవారిపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ బయోలజీ అధ్యపకురాలు లక్ష్మీ ప్రసన్న విద్యార్థినులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆంధ్ర రాష్ట్ర రత్న బిరుదు ఇవ్వాలి...షేక్ షఫీ ఉల్లాసాహెబ్



**పీలేరు మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అధికారం చేపట్టి 15 నెలలు కావస్తున్నది . ఎన్నికల ప్రచార సభలలో ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చి భారత దేశంలోనే కాక విదేశాలకు కూడా సూపర్ ముఖ్యమంత్రి అని పేరు తెచ్చుకొని రాష్ట్రానికే ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మా ప్రియతమ నాయకులు చంద్ర బాబుకు ఆంధ్ర రాష్ట్ర రత్న బిరుదు ఇవ్వాలని అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకుడు పారిశ్రామికవేత షేక్ షఫీ ఉల్లాసాహెబ్ బుధవారం తెలిపారు గతంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడుచంద్రబాబునాయుడుఎన్నోసంక్షేమపథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని . 13 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉంటూ ఏడుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. పేద బడుగు బలహీన వర్గాల వారు ఆర్థికంగానూ సామాజికంగాను విద్య వైద్య పరంగాను అభివృద్ధి చెందాలనేది.ఆయన ఆశయం తదనుగుణంగా రేషన్ షాపుల ద్వారా ఉచితంగా చేనేత వస్త్రాలను రంజాన్ తోఫా సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఒక దశలో హైదరాబాదుకు అమెరికా అధ్యక్షుని ఆహ్వానించిన ఘనత ఆయనకే దక్కింది. అభివృద్ధి బాటలో ప్రతి ఒక్కరి ప్రశంసలు కూడా అందు కున్నారు. తెలంగాణ జిల్లాలలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేశారు. విదేశీయులను ఆహ్వానించారు.రైతుల సంక్షేమానికి ప్రాజెక్టులు నిర్మించారు రాష్ట్ర విడిపోయిన తర్వాత 10 సంవత్స రాల కాంగ్రెస్ వైసిపి పాలనలో అభివృద్ధి కుంటుపడింది. 13/5/2024 లోజరిగిన కూటమి రాష్ట్ర ఎన్నికలలో 175 అసెంబ్లీ సీటులుగాను టిడిపికి 135, జనసేనకు 21, బిజెపికి 8 సీట్లు గెలిపించుకున్నారు. 25 ఎంపీ స్థానాలలో 16 టిడిపి,2 జనసేన,3 బిజెపి గెలిపించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వద్ద శభాష్ అనిపించుకున్నారని షఫీ ఉల్లా తెలిపారు. తల్లికి వందనం, దీపం పథకం, నిరుద్యోగ యువతీ యువతకు ఉద్యోగాల కల్పన, బీసీలకు రక్షణ చట్టం, అన్నదాతకు ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కింద నెలకు 4000 రూపాయలు పంపిణీ చేయడం వలన ప్రజలలో 80 శాతం చంద్రబాబుపై పూర్తి నమ్మకం ఏర్పడిందని, అమరావతి లో పునర్ నిర్మాణం పనులు జరుగుతున్నాయని, విదేశీయులు ఏపీలో పెట్టుబడులు పెట్టుటకు ముందుకు వస్తున్నారని ఇలాంటి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబును ఆంధ్ర రాష్ట్ర రత్న బిరుదు ఇవ్వాలని షేక్ షఫీ ఉల్లా తెలిపారు.

## పేద విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ

**రాజంపేట మేజర్‌న్యూస్:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాజంపేట శాఖ అధ్యక్షుడు బి. వేణు గోపాల్ నాయుడు ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు స్కూల్ ప్రధానోపాధ్యాయుడు డి. కృష్ణ మూర్తి సమక్షంలో 100 నోటు బుక్స్ పంపిణీ పంపిణీ చేసినట్లు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు నందకిషోర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం లో సంస్థ ఉపాధ్యక్షుడు బి. రామచంద్ర నాయుడు, సంయుక్త కార్యదర్శి టి. సుబ్బా రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కూలీలను ఆదుకోవాలి

– సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం మెరుగైన వైద్యసేవలు అందించి ఆదుకోవాలని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు.బుధవారం ఉదయాన్నే టమోటా కోతకు మదనపల్లి పట్టణం విజయనగర్ కాలనీ నుండి ముదివేడు వెళుతున్న వ్యవసాయ కూలీల ఆటో బోల్తాపడి 11 మంది కూలీలు గాయపడ్డారు.గాయపడిన కూలీలను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో వీరిని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో కరువు పరిస్థితుల వల్ల పనులు లేక వలసలు వెళ్లడం పెరిగిందన్నారు.మూడు వందల రూపాయల కూలీ కోసం మదనపల్లి పట్టణం నుండి గ్రామాలకు కూలీలు వెళుతుండటం కరువు తీవ్రతకు నిదర్శనమన్నారు.ఇరుకైన వాహనాల్లో ఎక్కువమంది కూలీలు పనుల కోసం వెళ్లడం,రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పెద్ద సంఖ్యలో పేదలు ప్రాణాలుకోల్పోవడం,తీవ్రంగా గాయపడడం జరుగుతుందన్నారు.ఉపాధిహామీపథకం పట్టణ ప్రాంతాల్లో విస్తరించాల్సిన ఆవస్యకతను వివ రించారు. గ్రామీణ ఉపాధి పనులకు కేంద్రం నిధుల కోతకోస్తే వాటిని సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.ముదివేడు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యవసాయ కూలీలకు మెరుగైన వైద్య సేవలుఅందించాలనిజిల్లా అధికార యంత్రాంగాన్ని కోరారు.గాయపడిన ప్రతి ఒక్కరికి రూ.ఐదు లక్షల చొప్పునప్రభుత్వంపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలోసిపిఎం పట్టణ నాయకులు నాగరాజు,రెడ్డి ప్రసన్న పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పట్టణాధ్యక్షుడిగా మధు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ పట్టణాధ్యక్షుడిగా మధు స్టూడియో అధినేత మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బుధవారం స్థానిక సిఎస్ఐ జిఎస్ఎం ఫంక్షన్ హాల్లో మదనపల్లె పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో భాగంగా మదనపల్లె పట్టణాధ్యక్షుడిగా మధును సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గతంలో రెండు పర్యాయాలు పట్టణాధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం అతడికి ఉంది.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలోని ఫోటో,వీడియో గ్రాఫర్స్ అభివృద్ధి కోసం తనవంతు కృషిచేస్తానన్నారు.ప్రతిఒక్కరికిసంక్షేమ పథకాలు అందే విధంగా ప్రయత్నిస్తామని,ఆపద సమయంలో యూనియన్ తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈసందర్భంగాపలువురుమధుకుప్రశంసలు,అభినందనలు తెలియజేశారు.

## ప్రజా ఉద్యమకారుల కేసులను ఉపసంహరించుకోవాలి

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య బుధవారం పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ప్రజా కోసం రైతుల కోసం కూలీలు కోసం నిరుపేద అయినటువంటి ప్రతి ఒక్కరి కోసం అను నిత్యం పోరాటాలు చేస్తున్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు పైన పోలీసులు బైండోవర్ కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. కేసులు పెట్టి ఉద్యమాలను ఆపాలనుకుంటే ఉద్యమాలను ఆపలేరని ఇంకా రెట్టింపు ఉద్యమాల ఉధృతం అవుతాయని పోలీసు యంత్రాంగంతెలుసుకోవాలని అన్నారు ఉద్యమకారుల పైన పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## ఎగువ చెన్నామర్రి అటవీ ప్రాంతంలో పులి సంచారం

– పులి పంజాకు బలైన కుక్క

– భయాందోళనలకు గురవుతున్న రైతులు,గ్రామస్తులు





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబలకోట మండలం,ఎగువ చెన్నామర్రి వద్ద హార్సీలీ హిల్స్ అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు ప్రజలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం స్థానిక రైతులు మాట్లాడుతూ మంగళవారం రాత్రి పొలం దగ్గర కట్టేసి ఉంచిన కుక్కను పులి చంపిందన్నారు.ఆర్.రెడ్డి శేఖర్ రెడ్డి పొలం దగ్గర వారి పెంపుడు కుక్కను ప్రతి రోజు రాత్రి సమయంలో కాపలాగా చెట్టుకు కట్టేసే వాడు.ఈ క్రమంలో మంగళవారం రాత్రి చెట్టుకి కట్టేసి ఉన్నపెంపుడు కుక్కని చంపేసి అడవికి తీసుకెళ్లింది.బుధవారం తెల్లవారి పొలం వద్దకు వచ్చి చూడగా కుక్క లేకపోవడంతో రక్త మరకలు ఉండడంతో భయందోళనకు గురయ్యారు.ఈ విషయం స్థానికులు లకు తెలుపగ స్థానికులు అందరు అక్కడికి వచ్చి అటవీశాఖ వారికీ సమాచారం అందజేశారు.అటవీ శాఖ వారు వచ్చి అడుగు జడలు చూసి పులి అని నిర్ధారించారు.ఫారెస్ట్ ఆఫీసర్ జయరాం గ్రామస్తులు,రైతులు,స్థానికులకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బోర్డుల ఏర్పాటు




**నందలూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు విజయవంతంగా ప్రజలకు అందివ్వడం జరిగిందని అందుకు అనుగుణంగా ప్రభుత్వం నుండి వచ్చిన పోస్టర్ బోర్డు ను నందలూరు బస్ స్టాండ్ కూడలిలో డివిజనల్ పంచాయతీ అధికారి మస్తాన్ వల్లి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చినప్పటి నుండి ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలకు కట్టుబడిఉందని అన్నారు. నందలూరు మండలం లోని పంచాయతీల నందు చెత్త సేకరణకార్యక్రమంపైడిప్యూటీఎంపీడీవో సునీల్ కుమార్ పంచాయతీ కార్యదర్శి ల తో కలసి వార్డు ల పరిశీలన చేయడం జరిగింది. చెత్త సేకరణ చేయడంలో అలసత్వం వహించరదని డిఎల్‌పిఓ మస్తాన్ వల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పల్లి పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్, నందలూరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కర్మ క్రియల కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి నివాళులర్పించిన వైసీపీ నాయకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు మండలంఅనంతరాజుపేట కు చెందిన వైయస్సార్సీపి సీనియర్ నాయకులుపంజం సందీప్ రెడ్డి తండ్రిగారు పంజం అమర్నాథ్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు ,పంజం వేణుగోపాల్ రెడ్డి ,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీసంయుక్త కార్యదర్శిమందలనాగేంద్ర,స్థానిక ఎంపిటిసి బండారు మల్లికార్జునవార్డు సభ్యులు రంగారెడ్డి పాల్గొన్నారు.కోడూరు టౌన్ పగడాల పల్లికి చెందినచీనాకులఆంజనేయులు తల్లి కర్మ క్రియల కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి ఘననివాళులర్పిస్తున్నకోడూరుపట్టణ వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్‌రమేష్‌బాబురాష్ట్రవైఎస్ఆర్‌కాంగ్రెస్‌జాయింట్ సెక్రెటరీ మందలనాగేంద్ర,వైసిపియూత్‌మందలపవన్‌సాయి,వాసబాబు,ప్రీతం పాల్గొన్నారు.



# రాష్ట్ర డైరెక్టర్‌ను సత్కరించిన ఎస్ కె ఆర్ నగర్ హరిజనవాడ కాలనీవాసులు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని మాధవరం వన్ గ్రామపంచాయతీలోని ఎస్‌కె ఆర్ నగర్ హరిజనవాడ కాలనీవాసులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియమించిన రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ నాగూరు వీరభద్రుడు గారిని శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి తమ సమస్యలను పరిష్కరించవలసిందిగా రాష్ట్ర డైరెక్టర్ వీరభద్రుడిని కోరారు. ఈ వీరభద్రుడు స్పందిస్తూ ప్రజలకు కార్యకర్తలకు తన శక్తి వంచన లేకుండా మంచి చేయడం కోసం ఎంతకైనా పోరాడుతానని మీ సమస్యలను పార్టీ పెద్దలకు తెలియజేసి అధికారుల ద్వారా పూర్తిగా సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. తనను సన్మానించిన కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రివర్యులు ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో చేరే విధంగా కార్యకర్తలు పనిచేయాలని ప్రతి పథకాన్ని పేదవారికి అందజేసే విధంగా కృషి చేయాలని తెలియజేశారు.ఈరోజు అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభలో బాబు ప్రకటించిన ఆటో డ్రైవర్లకు ఏడాదికి 15000 పంపిణీ పథకం నిజంగా హర్షించదగ్గ పరిణామమని ప్రతి ఆటో కార్మికులకి ఈ పథకం ఎంతగానో చేయూత కలిగిస్తుందని ఆటో డ్రైవర్ల పైన మన కూటమి ప్రభుత్వానికి ఉన్న ప్రేమకు అద్దంపడుతోందనివారుఅన్నారు.ఈ కార్యక్రమంలో గాలిచిన్న,రమణయ్య,సుబ్బారామయ్య, లక్షుమయ్య, శంకర్,నారాయణ, హరి తదితరులు పాల్గొన్నారు.